నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
వైఎస్ఆర్ కడప
గురువారం 10 ఏప్రిల్ 2025 : పేజీలు 8

## ప్రజా దర్బార్ నిర్వహించిన కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి



కడప సిటీ మెజర్ న్యూస్ కడప నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం బుధవారం ఉదయం 10 గంటల నుండి 1:00 వరకు ప్రజాదర్బార్ నిర్వహించారు ప్రజల నుండి విన్నతులు స్వీకరించి అత్యవసరమైన వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుంది. ముఖ్యం గా కడప నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్యను తక్షణమే నా దృష్టికి తీసుకు రావాలని మంచి నీటి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు కోసం అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు రోడ్లు డ్రైనేజీ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆమె తెలిపారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రజల దర్బార్ నిర్వహించడం జరిగింది.



# అడ్డు, అదుపు లేకుండా.. తవ్వేస్తున్నారు

- రెచ్చిపోతున్న మట్టి, గ్రావెల్ మాఫియా
- కొండలు, గుట్టలు గుల్ల..
- చెరువుల్లోను ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు
- అనుమతులు.. నిబంధనలు గాలికి
- చోద్యం చూస్తున్న మైనింగ్, నీటిపారుదల శాఖ అధికారులు
- గంజికుంట ఇరిగేషన్ భూముల్లో తవ్వకాలపై లోకాయిక్తుకు ఫిర్యాదు


కడప బ్యూరో – మేజర్ న్యూస్

జిల్లాలో మట్టి, గ్రావెల్, మైనింగ్ మాఫియాకు అడ్డేలేకుండా పోయింది. కొండలు, గుట్టలు, చెరువులు కావేవి తవ్వకానికి అనర్హం అన్నట్లుగా సాగుతోంది. కనిపించిన ప్రతిచోటా భారీ యంత్రాలతో ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. గుట్టలను గుల్ల చేయగా చెరువుల రూపురేఖలే మారిపోతున్నాయి. అధికార పార్టీ నేతల అండతో మట్టి అక్రమ తరలింపు యధేశ్చగా సాగుతోంది. నిబంధనలు, అనుమతులు ఇవేమి పట్టించుకోవడం లేదు. నిత్యం వందల వాహనాల్లో మట్టి, గ్రావెల్ తరలిస్తున్నా అధికారులు ఛోద్యం చూస్తున్నారు. తమకెందుకు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అవునా?.. చూస్తాం.. అంటూ ముక్తసరి సమాధానాలతో దాటవేస్తున్నారు. ఫిర్యాదులను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కడప, మైదుకూరు, కమలాపురం, పులివెందుల ఇలా అన్ని నియోజక వర్గాల్లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. కొన్ని ప్రాంతాల్లో అడ్డుకున్న వారిపై ప్రత్యక్ష దాడులకు తెగబడుతున్నారు. ఆయా ప్రాంతాల్లోని కొంత మంది పోలీస్ అధికారులు సైతం ఈ మాఫియాకే వంత పాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా మట్టి, గ్రావెల్ మాఫియా అరాచకాలకు అంతే లేకుండా పోయింది.

(వార్త 2లో..)

# 11న ఒంటిమిట్టకు సీఎం రాక

**రాత్రికి సీఎం దంపతులు ఒంటిమిట్టలోనే బస**



కడప బ్యూరో, మేజర్ న్యూస్

కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 11న జిల్లాకు రానున్నారు. ప్రభుత్వం తరుపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. తరువాత రాత్రికి ఒంటిమిట్టలోనే బస చేస్తారని తెలుస్తోంది. ఆ మేరకు సీఎం షెడ్యూలు ఖరారైంది.

ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి కడపకు బయలు దేరతారు. 4.30 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గాన ఒంటిమిట్ట టిటిడి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకుంటారు. సాయంత్రం 6 గంటల నుంచి 6:30 మధ్య కోదండ రామస్వామికి సీఎం దంపతులు ప్రభుత్వం తరుపున స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. 6:45 నుంచి 8:30 వరకు సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొంటారు. అక్కడి నునంచి రాత్రి 8:40కి తిరిగి టీటీడీ

మిగతా 2పేజీలో

## సీతారాముల కల్యాణం విజయవంతం చేద్దాం!

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**జేసీ అదితిసింగ్ తోకలిసి అధికారులతో సమీక్ష**

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్




ప్రతి ఒక్కరూ కార్యదీక్షతో విధులు నిర్వర్తించి, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని.. కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్‌లోని సభభవన్‌లో... జేసీ అదితి సింగ్ సింగ్‌తో కలిసి శ్రీ కోదండరామ స్వామి వారి కల్యాణోత్సవ విధుల నిర్వహణపై సంబం దిత లైజన్ అధికారులకు ఒక్కరోజు శిక్షణలో భాగంగా వారికి కేటాయించిన అంశాల్లో పనుల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న అంగరంగ వైభవంగా జరుగనున్న శ్రీ సీతా రాముల కళ్యాణోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చునే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి

మిగతా 2పేజీలో

## ప్రొద్దుటూరులో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 23 మంది అరెస్టు

**నగదు, 23 సెల్ ఫోన్లు స్వాధీనం : డిఎస్పి భావన**



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 23 మంది అరెస్ట్ చేసి, నగదు, 23 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి భావన తెలిపారు. బుధవారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ అరికట్టు విషయమై గట్టి నిఘా ఏర్పాటు చేయడమైనదని, ఈ క్రమంలో 8 వ తేదీ రాబడిన కచ్చితమైన సమాచారముపై ప్రొద్దుటూర్ 1 టౌన్ సీఐ, ఎస్సై మరియు వారి సిబ్బంది ప్రొద్దుటూర్‌టౌన్ రామేశ్వరం నీళ్ళ ట్యాంకిల వద్ద క్రికెట్ బెట్టింగ్ నిర్వహించి అందుకు సంబంధించిన లావా దేవీలు జరుపుతుండిన 18 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2 లక్షల 5వేల రూపాయలు డబ్బు, 18 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. పై కేసులో పుత్తా గిరీష్ అను వ్యక్తి గతం లో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించి నష్ట పోయి వుండగా, అతని గురించి తెలుసుకొన్న (బిగ్ బుల్) వెబ్సైట్ వారు అతని సంప్రదించి బెట్టింగ్ నిర్వహించమని కోరగా, అతను సదరు వెబ్సైట్ ద్వారా కమిషన్ పొందుతూ తనకు తెలిసిన వారి ద్వారా క్రికెట్ బెట్టింగ్ ఆడే వారిని పై వెబ్సైట్లో చేర్చి వారి ద్వారా మరికొంతమందిని బెట్టింగ్ సభ్యులుగా చేర్చి, ఒక వ్యవస్థీకృతముగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు,అయితే ప్రతి ఆన్లైన్ గేమ్ యాప్, వెబ్సైట్ల పైన మా నిఘా వున్నందున, సదరు వ్యక్తి గురించి కనిపెట్టి అతనిని మరియు అతని అనుచరులైన మరో 40 మందిని గుర్తించడమైనదని తెలిపారు. వారిలో మంగళవారం గిరీష్‌తో కలిపి మొత్తం 18 మంది అరెస్టు కాగా, మిగిలిన వారిని అరెస్టు చేయవలసి ఉన్నదని డిఎస్పి భావన తెలిపారు. ప్రొద్దుటూర్ టౌన్ కోనేటి కాల్వ వీధికి చెందిన షేక్ మాబు షరీఫ్ అలియాస్ చుంచు, పిందాల జనార్దన్ రెడ్డి, భూమిరెడ్డి నాగార్జున రెడ్డి, వేంపల్లి సుదర్శన్ రెడ్డి, శ్రీరామ్ సుబ్బరాయుడు అను వారు, ప్రొద్దుటూర్ టౌన్ ఇస్లాం పురం దర్గా వద్ద ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో వారు బెట్టింగ్ నిర్వహించి, అందుకు సంబంధించి ఇంతవరకు తమ మధ్య వున్న డబ్బు లావాదేవీలు, పంపకాలు చేసుకొనుచుండగా, రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు ప్రొద్దుటూర్ 1 టౌన్ సిఐ రామకృష్ణా రెడ్డి, వారి సిబ్బంది సదరు వ్యక్తులను

మిగతా 2పేజీలో

# 11న కలెక్టర్ రేట్ వద్ద బీసీ సమరభేరి

## బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గౌస్‌పీర్ పిలుపు




బద్వేల్ మేజర్‌న్యూస్.. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలి అని బీసీ సమరభేరిని జయప్రదం చేయండి బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు నుసిమి గౌస్‌పీర్ బుధవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రోజున బద్వేల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కాంస్య విగ్రహం నందు ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కడప కలెక్టరేట్ కార్యాలయం వద్ద బీసీ సమరభేరి బీసీలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జరుగు నిరసన కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ బీసీ రమణ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బీసీ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024 సంవత్సరంలో మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కులగనన చేపట్టారు కానీ వాటిని బయట పెట్టలేదు మరియు జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వలేదు ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఈ కులగనన లెక్కలను బయట పెట్టలేదన్నారు పూలే ఆశయ సాధన సమితి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత నాయకులు చిన్నయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు సత్తార్ బీసీ నాయకులు కత్తి బ్రహ్మయ్య, మాట్లాడుతూ ఆయా కులాల సామాజిక ఆర్థిక అభివృద్ధికి కావలసిన ప్రభుత్వ విధానాల రూపకల్పన కు దోహదపడే విధంగా ఉపయోగిస్తే వెనుకబడిన కులాలకు మేలు జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి ఏపీజీబీ ప్రధాన కార్యాలయం తరలింపు అన్యాయం

## – డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్



జమ్మలమడుగు మేజర్ న్యూస్:2025 మే 1 నుండి రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేస్తూ, దాని ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 7న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం అన్యాయమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తాజాగా, కర్ణాటకలో రెండు గ్రామీణ బ్యాంకులు విలీనం అయ్యాయని,పెద్ద బ్యాంకు అయిన కర్ణాటక గ్రామీణ బ్యాంకు కేంద్రమైన బళ్లారిలో రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఏపీజీబీ ఉన్న కడపలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయకుండా అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడం దారుణమని తెలిపారు. 18 సంవత్సరాల ఏపీజీబీ విజయాలు ఈరోజు అడవిగాచిన వెన్నెలగా మారిపోతున్నాయని అన్నారు. రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని తరలించడం సరైనది కాద న్నారు. విభజన చట్టంలోనివి యివ్వడం లేదు, క్రొత్తవి రాకపోగా వున్నవి తరలించడం,జిల్లాపై వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు ఉద్యమించడం తప్ప మరొక మార్గం లేదని తెలిపారు.

# పేదోళ్ళ సొంతింటి పై చిత్తశుద్ధిలేని కూటమి ప్రభుత్వం : సిపిఐ




యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల కార్యాలయం బుధవారం తాహశిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నేతృత్వంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మాట్లాడుతూ పేదవాడి ఇళ్ల గురించి గొప్పగా చెప్పే పాలకులు చేతల్లో విఫలమవుతున్నారని, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇళ్ల సమస్యలను నిర్దిష్ట కాలపరిమితి తో పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ప్రభుత్వం టిడ్కో సంస్థ ద్వారా ఇండ్లు నిర్మాణం చేపట్టినా గత జగన్ ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు అందజేయలేదని ఇప్పటికైనా టీడ్కో ఇండ్లు లబ్ధిదారుల కు అందజేసి న్యాయం చేయాలన్నారు. టిడ్కో లబ్ధి దారులందరూ వేలు, లక్షలు డిపాజిట్లు చెల్లించి బ్యాంకు లోన్లు చెల్లించుకుంటూ బాడుగ ఇళ్లల్లో ఏళ్ళ తరబడి నివసిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సచివాలయం పరిధిలో, తాసిల్దార్ కార్యాలయాల్లో, అధికారులు పేద ప్రజల నుంచి ఇళ్ల స్థలాలు అర్జీలు స్వీకరించే కార్యక్రమం చేపట్టాలన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల మూడు సెంట్లు అర్హులైన వారందరికీ ఇవ్వడానికి ఇప్పటి నుండే స్థల సేకరణ చేపట్టాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జమ్మల మడుగు నియోజకవర్గ కార్యదర్శి ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఇంటి స్థలం లేని వారు, రేషన్ కార్డు లేని వారికి, పెన్షన్లు కొత్త వాటికి అప్లికేషన్లు తీసుకొని అర్హులైన వారికి అందించాలని కోరారు కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి శరత్, గిరి జన సమాఖ్య జిల్లా నాయకులు ఎన్ వెంకట్‌రాముడు, సిపిఐ మండల సమితి సభ్యులు బియమ్ షరీఫ్, బి ప్రతాప్, ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు గంగమ్మ, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు లీలకృష్ణా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బినామీ పట్టాదారులకు అండగా పోలీస్ అధికారులు


కాశీనాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలంలో బినామీ పట్టాదారులకు నరసాపురం సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు అండగా ఉంటూ పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పోలయ్యలు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని అక్కం గుండ్ల రెవెన్యూ పొలంలో ఇతర జిల్లాలకు చెందిన భూ కబ్జాదారులు బినామీ పట్టాలు సృష్టించుకుని పేదలు సాగు చేస్తున్న భూమి మాది అంటూ దౌర్జన్యానికి దిగుతుంటే దానికి పేదలు అడ్డుకుంటే ఈ విషయంపై నరసాపురం సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు బినామీ పట్టాదారులకు మద్దతు పలుకుతూ పేదలను ఇబ్బంది పెట్టడం సరైన విధానం కాదని వారు అన్నారు బినామీ ఆర్మీ పట్టాల సంపాదించుకొని ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులకు కలెక్టర్ దగ్గర నుంచి వచ్చిన ఉత్తర్వులు చూపించమని అడిగినా రెవెన్యూ కార్యాలయంలో వారికి పట్టాలు ఇచ్చిన ఫైలు చూపించమని అడిగినా ఏవీ లేవని బినామీ పట్టాలు సంపాదించుకున్నారని సబ్ ఇన్స్పెక్టర్కు ఎన్ని చెప్పినా పేదలు చెప్పింది వినిపించుకోకుండా భూ కబ్జాదారులకే అండగా ఉండటం ఇది న్యాయమైన విధానం కాదన్నారు పేదలు గట్టిగా అడిగితే మీ పైన కేసులు బనాయిస్తం ఇబ్బంది పడతారని బెదిరిస్తున్నారని ఆయన అన్నారు బినామీ ఆర్మీ పట్టాలు కలిగిన సర్వే నెంబర్లు 6, 7, 9, 10, 13, 19, 20, 21, 26, 29, 39, 40, 41, 79, 81 129 165 173 190 ఇంకా కొన్ని సర్వే నెంబర్లలో దాదాపు 100 ఎకరాలు భినామి పట్టాలు కలిగి ఉన్నారన్నారు భూమిలో దాదాపు 15 సంవత్సరాల నుండి పేదల సాగు చేసుకుంటున్నారు అన్నారు ఈ సర్వే నంబర్లు అన్ని 2018 సంవత్సరంలో అప్పటి తాసిల్దార్ మల్లికార్జున 6 మంది తహసిదారుల సర్వే రిపోర్టును ఆధారంగా ఈ భూములలో పేదలు సాగులో ఉన్నారని సర్వేలో తేలిందని ఇవన్నీ క్యాన్సల్ చేయాలని అప్పటి ఆర్డీవోకు కలవడం జరిగింది.

# బంగారు గొలుసు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: బంగారు గొలుసు దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేశామని త్రీ టౌన్ సిఐ గోవింద రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక త్రీ టౌన్ పోలీసు స్టేషనులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం హోమస్ పేట లోని 7/307, ఇంటి నందు ఆయుర్వేదిక్ మందుల షాప్ నిర్వహిస్తున్న ఫిర్యాది అయిన ముంగర సుభాషిని, అనే వృద్ధురాలు ఒంటరిగా ఉండగా ముద్దాయిలు మందులు కావాలనే నెపంతో ఇంటిలోనికి ప్రవేశించి సదరు వృద్ధురాలిని బెదిరించి ఆమె మేడలో ఉన్న సుమారు 25 గ్రాముల బంగారు గొలుసు, బంగారు డాలర్ ను దొంగలించుకొని పోయారని సుభాషిణి ఫిర్యాదుపై ప్రొద్దుటూరు 3 పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా ప్రొద్దుటూరు సబ్-డివిజినల్ పోలీసు ఆఫీసర్ అయిన భావన ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో ఎస్సై యోగేంద్ర సిబ్బంది దస్తగిరి, సుబ్రహ్మణ్యం, బాల ఏసు, జనార్ధన్ రెడ్డి మహిళా కానిస్టేబుల్ సుధామనిలు పుర వీధులలో ఉన్న సిసికెమరాలను పరిశీలించి వాటి ఆధారంగా బుధవారం ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో, వాసవి సర్కిల్ వద్ద వున్న బస్టాపు నందు ముద్దయిలైన చాపాడు మండలం బద్రిపల్లి గ్రామానికి చెందిన చిలంకూరి బాలయ్య, ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందిన శ్రీరామ ఏసు రత్నమ్మ లనురయ అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 29 గ్రాముల గొలుసు మరియు బంగారు డాలర్ ను స్వాదిన పరచుకున్నామని వివరించారు. ముద్దాయిలను కేసు తదుపరి చర్య నిమిత్తం రేమాండు కు పంపామని తెలిపారు. కాగా కేసు ఛేదనలో ప్రతిభ కనపర్చిన తాను, ఎస్సై, యోగేంద్ర మరియు సిబ్బంది దస్తగిరి, సుబ్రహ్మణ్యం, బాల ఏసు, జనార్ధన్ రెడ్డి మహిళా కానిస్టేబుల్ సుదామని లను ప్రొద్దుటూరు డీఎస్పీ అభినందించి తగు రివార్డుల కురకు సిఫార్సు చేశారన్నారు.

# హైకోర్టులో సోషల్ మీడియా కార్యకర్త పవన్‌కు ఊరట



పులివెందుల మేజర్ న్యూస్ ఏపీ హైకోర్టు సోషల్ మీడియా కార్యకర్త పవన్‌కు ఊరట దక్కింది తాము చెప్పేంత వరకు కేసు విచారణ నిలిపివేయాలని పులివెందుల పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. పులివెందులలోని పవన్ అనే సోషల్ మీడియా కార్య కర్త హత్య సినిమాలో క్లిప్పింగులు వాట్సాప్ లో షేర్ చేశారని సోషల్ మీడియా కార్యకర్త పవన్ పై కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటికే పలుమార్లు విచారించిన పోలీసులు అందుకని పులివెం దుల పోలీసులపై చెప్పే వరకు ఏసి విచారణ నిలిపివేయాలని ఏపీ హైకోర్టు పోలీసులకు సూచించింది

# శాఖల వారి ప్రగతిపై రెండో దశ సమీక్ష



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్. యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శాఖల వారీగా సమీక్షను బుధవారం ప్రారంభించారు. జాతీయ విద్యా విధానం - 2020ని ప్రకారం విద్యార్థుల సంపూర్ణ ప్రగతికి విశ్వవిద్యాలయంలోని శాఖల ఆలోచనలు, భవిష్యత్తు ప్రణాళికలు స్టడీ చేసేందుకు ఆయన పలు విభాగాల ను సందర్శించారు. ఎంబీఏ. విభాగాధిపతి డా.పి.సరిత, కామర్స్ సహ ఆచార్యులు డా.విజయ భారతి, ఎంసీఏ. శాఖ సహ ఆచార్యులు డా.రెడ్డయ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి వారి విభాగాల అభివృద్ధి గురించి ఉపకులపతి ముందు వివరించారు. శాఖల భవిష్యత్తు కార్యచరణ ప్రణాళిక, లక్ష్యాలను, విజన్ డాక్యుమెంట్ రూపొందించడం గురించి వివరించారు. వైస్ ఛాన్సిలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు సూచన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు మన ప్రధాన లక్ష్యమన్నారు. నైపుణ్య కేంద్రాలు,విద్యా ప్రయోగశాలలు, పరిశోధన ప్రయోగశాల కోసం అవసరమైన మౌలిక సదు పాయాలను సృష్టించేందుకు పరిశ్రమలు సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించాలని గ్యాస్ బండతో శవయాత్ర



బద్వేల్ మేజర్ న్యూస్.. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెంచిన గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక నాలుగు రోడ్ల సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు గ్యాస్ బండతో శవయాత్ర చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ పెట్రోలు,డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని రద్దు చేసి అంతర్జాతీయ ముడి చమురు ధరలకనుగుణంగా ధరలను తగ్గించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నదన్నారు. రూ.2లు అదనపు సుంకాన్ని విధించినా ధర పెంచలేదంటూ ప్రజలను మభ్యపరిచి, మోసపుచ్చటాన్ని సిపిఐ(ఎం) నిరసిస్తున్న దన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుంకాన్ని రద్దు చేసి పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే లీటరు రూ.2.లు చొప్పున తగ్గించాలని, ఇప్పటికే పెరిగిన విద్యుత్ చార్జీలను చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రజానీకానిపై పుండు మీద కారం చల్లిన చందంగా వంట గ్యాస్ పై ఒకేసారి 50 రూపాయలు పెంచడంతో ప్రజలపై మరింత భారాలు పడనున్నాయని వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని లేకపోతే రానున్న కాలంలో ప్రజా మద్దతుతో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడతా మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ షరీఫ్, గంప అనంతమ్మ, పసుపుల మోక్షమ్మ, శాఖా కార్యదర్శులు షేక్ మస్తాన్ బీ, షేక్ ఆదిల్, ముడియం నరసింహ నాయకులు నాగార్జున, బాల గురయ్య, ఓబుల్ రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

# సాగు, తాగు నీరు - సంక్షేమం, అభివృద్ధి వైయస్ కుటుంబంతోనే సాధ్యం

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు




పులివెందుల మేజర్ న్యూస్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాం లో 90 శాతం పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పులివెందుల అభివృద్ధి పనులు జలజీవన్ మిషన్ వాటర్ ఇంటిగ్రేటెడ్ విధానం, క్రికెట్ స్టేడియం ను షాపింగ్ కాంప్లెక్స్ లు, ఆగిపోయిన సిమెంట్ రోడ్లను పూర్తిగా నిర్వీర్యం చేసి ఇప్పుడు కూటమి నాయకులు నాటకాలు ఆడుతున్నారని వైసిపి నాయకులు మండి పడ్డారు. ఈ సందర్భంగా పాత ఎమ్మెల్యే ఆఫీస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ రోజు పులివెందుల ప్రాంతం లో వ్యవసాయం నీటి ఆధారిత పంటలు అయిన అరటి ,దానిమ్మ ,డ్రాగన్ హార్టికల్చర్ వైపు రైతులు వెళ్తున్నారంటే దానికి పులివెందుల ప్రాంతానికి సాగు నీళ్లు అందించిన ఘనత వైఎస్ కుటుంబానిది, జలజీవన్ మిషన్ క్రింద త్రాగునీటి కోసం మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ ద్వారా ఇంటి ఇంటికి నీరు సరఫరా చేసే పనులు 95 శాతం పూర్తి చేస్తే మిగిలిన 5 శాతం పనులు పూర్తి చేయడానికి ఏడాది కావస్తున్నా పూర్తి చేయలేని దుస్థితి లో కూటమి ప్రభుత్వం ఉంది,కాంట్రాక్టర్ లు కాదు ప్రభుత్వమే ఇక్కడ ఉన్న స్టేడియం ను రద్దు చేసి నిధులు లేకుండా చేసి వాయల్పాడు లో ఏర్పాటు చేస్తున్న స్టేడియంకు స్ప్రింక్లర్ మోటార్ లు, మొత్తం మెటీరియల్ ను తరలించారు, నిరూపించడానికి వైఎస్ఆర్ సీపీ సిద్ధం, రెండు సంవత్సరాలు కోవిడ్ వచ్చిన పులివెందుల అభివృద్ధిని కొన సాగించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే , కూటమి నాయకుల కు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి వరకు ఎన్ని రూపాయలు నిధులు ప్రభుత్వం నుంచి విడుదల చేశారో చూపించాలి, పులివెందుల మోడల్ టౌన్‌కు గానీ పులివెందుల మున్సిపాలిటీకి గానీ రూపాయి కూడా విడుదల చేసిన పాపాన పోలేదు. అన్నిరంగాల వారిని మోసం చేసి కరెంట్ చార్జీలు పెంచి స్మార్ట్ మీటర్‌లు లేకుండా చేస్తాం అని బురిడీ కొట్టించి రైతులకు పెట్టుబడి సాయం, విద్యార్థులకు సరైన విద్య వసతులు, ఉద్యోగులకు బకాయిలు, నిరోద్యుగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి కొన్ని వేల కోట్లు అప్పులు చేస్తూ ఇప్పుడు మేక వన్నె పులి లా మారి ప్రజలని పట్టి పీడిస్తోంది. కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప , నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్, వైస్ చైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి,కౌన్సిలర్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23 నుంచి ఇంటర్ విద్యార్థులకు తరగతులు



కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) ఇంటర్మీడియట్ ఆన్యువల్ అకాడమిక్ క్యాలెండర్‌ను అనుసరించి, అన్ని జూనియర్ కళాశాలు ఈ నెల 23 వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని, ఏప్రిల్ 24 నుండి జూన్ 1వ తేది వరకు వేసవి సెలవులుగా ఇంటర్ విద్యమండలి నిర్ణయించింది కావున ఈ నిబంధ నలను జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల యాజమాన్యం అందరూ ఇకవిధిగా పాటించాలని బండి వెంకట సుబ్బయ్య కడప ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రథమ సంవత్సర అడ్మిషన్లు నిర్వహించాలని వారికి కూడ బ్రిడ్జి కోర్స్ సిలబ స్ మేరకు తరగతులు నిర్వహించాలని ప్రకటనలో తెలియ జేశారు. ద్వితీయ/ప్రథమ విద్యా ర్థులకు తరగతులు నిర్వహించని జూనియర్ కళాశాలల బోర్డు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకొనబడునని బండి వెంకట సుబ్బయ్య తెలియచేశారు.

# బిషప్ పట్టాభిషేక మహోత్సవానికి తరలివెళ్ళిన కథోలిక విశ్వాసులు



కలసపాడు మేజర్ న్యూస్ కడప కథోలిక మేత్రాసనానికి నూతనంగా ఎన్నికైన బిషప్ డాక్టర్ సగినాల ప్రకాష్ పట్టాభిషేక మహోత్సవం కడప మరియా పురంలో ఘనంగా జరిగింది. ఆ కార్యక్రమానికి ఓబులాపురం శోభన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నిగ్రామాల కథోలిక విశ్వాసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పది బస్సుల్లో భారీగా తరలివెళ్ళారు. ఆయన కోసం ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. కార్యక్రమ అనంతరం భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరాలు గా రెగ్యులర్ బిషప్ లేక అభివృద్ధి కుంటుపడిందని అయితే ఇప్పుడు కడప మేత్రాసన గురువే బిషప్ కావడంతో హర్షం వ్యక్తం చేశారు. విద్య ఆరోగ్యం ఆద్యాత్మిక సేవా రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని నూతన పరిపాలన తో ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కలసపాడు కాశినాయన పోరుమామిళ్ల బి కోడూరు బద్వేల్ గోపవరం అట్లూరు మండలాల కతోలిక విశ్వా సులు బంధుమిత్రులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్వీ ఎన్నార్ ప్రొఫెసర్ నరహరికి డాక్టరేట్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఎస్వీఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడు తిరువీధుల నరహరి కి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి వారు పీహెచ్డీ డాక్టరేట్ ను మంజూరు చేశారు. ఈయన ఆచార్య మామిళ్ళ రాజశేఖర్ పర్యవేక్షణ, మార్గదర్శనంలో సర్వీస్ క్వాలిటీ ఇన్ బ్యాంకింగ్ సెక్టార్ ఎ స్టడీ విత్ రెఫరెన్స్ టు ఎస్బిఐ అండ్ ఐసిఐసిఐ బ్యాంక్స్ ఇన్ వైయస్సార్ కడప డిస్టిక్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనే విషయంపై పరిశోధనకు గాను టీ నరహరి కి పీహెచ్డీ మంజూరు అయ్యిందని ఎస్వీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం దాంలా నాయక్ తెలిపారు. టి.నరహరిని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



దువ్వూరు మేజర్ న్యూస్ గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా పుడతారని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ హెచ్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి లు పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు ప్రాదమిక అరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం" దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి ల ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. దువ్వూరు మండలం పరిధిలో ని అన్ని సచివాలయం పరిధిలో ని గ్రామాల నుండి 36మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నరు,13 మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడమైనది, మరియు అందరికి ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, వారికీ ఎత్తు, బరువు, హెచ్ బి గ్రూపింగ్, రక్త పరీక్షలు, యూరిన్, ఆల్బుమిన్, షుగర్ పరీక్షలు చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ బయన్న తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రభుత్వం వారు అందించే ప్రోత్సాహకాలు, జననీ సురక్ష ప్రధానమంత్రి మాతృత వందన యోజన, జననీ సురక్ష యువజన పథకల ద్వారా వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ లబ్ధి పొందాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో ఆల్ సూపెర్వైసర్స్,స్టాఫ్ నర్సులు, హాస్పటల్ స్టాఫ్ , ఏఎన్ఎంలు, సిహెచ్ వోలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మంసాగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని బ్రహ్మం సాగర్ (తెలుగంగ ప్రాజెక్ట్) లో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం బ్రహ్మంసాగర్‌లో మగ శవం పైకి తేలాడడంతో స్థానికులు పోలీసులకు తెలపక సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఎవరికైనా తెలిసింటే బ్రహ్మంగారిమఠం పోలీసువారికి సమాచారం అందించగలరు. బ్రహ్మంగారిమఠం ఏఎస్ఐ,'ంద్రప్ప యాదవ్ ఫోన్ నెంబర్ 9440094128, సబ్ ఇన్స్పెక్టర్ జై చంద్రశేఖర్, 21100624 సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ 9121100621

# రసాభాసగా మారిన కౌన్సిల్

**మున్సిపాలిటీ ఆదాయం పెంచాలి - ఎమ్మెల్యే వరద**

**దోమల నివారణ చర్యలు చేపట్టాలి - ఇంచార్జ్ చైర్మన్ ఖాజా**




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ ఆదాయం పెంచాలని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ భవనంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అనారోగ్య కారణాల దృష్ట్యా సమావేశానికి గైర్హాజర్ కావడంతో మున్సిపల్ కమిషనర్ సమావేశానికి అధ్యక్షత వహించాల్సిందిగా వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దిన్ ను ఆహ్వానించారు. ఇన్చార్జి చైర్మన్ సి ఎస్ ఖాజా మొహద్దీన్ అధ్యక్షతన సాధారణ మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆఫీసియో సభ్యులుగా స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు 53 అంశాలతో కూడిన సాధారణ అజెండాను పొందుపరిచారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభంలోనే చైర్మన్ ఖాజా మాట్లాడుతూ పాలకమండలి సమావేశంలో అధికారులు కౌన్సిల్ సభ్యులు పాత్రికేయులు తప్ప ఇతర వ్యక్తులు ఎవరున్నా బయటకు వెళ్లిపోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై కౌన్సిల్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసు కోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో ఇంచార్జి చైర్మన్ సీఎస్ ఖాజా మొహిద్దిన్ సమావేశాన్ని 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అక్కడే ఉన్న పోలీసులు సభ్యులను వారించి వారి వారి స్థానాలకు పంపించడంతో వాగ్వివాదం సద్దుమణిగింది. వాయిదా అనంతరం ప్రారంభమైన సమావేశంలో పలు కీలక అంశాల పై సభ్యుల మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రధానంగా మున్సిపల్ స్థలాల ఆక్రమణ పై కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష లేవనెత్తారు. తన 13 వార్డులో ఆక్రమణలు జరుగుతున్నాయని కొన్ని నెలల నుండి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు ఒక్కొక్క కమిషనర్ ఒకరకంగా సమాధానం చెప్పడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా సర్వేయర్ తో కొలతలు



చేయించి అక్రమంగా జరిగిందా లేదా తేల్చాలని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ అందుకు తగ్గ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కొర్రపాడు రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన నేపథ్యంలో 21 వ వార్డు కౌన్సిలర్ నాగేంద్రారెడ్డి తన బంధువులకు చెందిన సమాధులను తమ అనుమతి లేకుండా మున్సిపల్ అధికారులు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఈ అంశంపై కల్పించుకున్న ఎమ్మెల్యే వరద పట్టణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎన్ని అడ్డంకులు వచ్చినా రోడ్ల విస్తరణ పనులు చేసి తీరుతామని తెలిపారు. తాత్కాలిక కూరగాయల మార్కెట్ రుసుములు వసూలు చేసేందుకు వేసిన వేలంపాట అంశంతోపాటు గతంలో జరిగిన సమావేశాన్ని సవాల్ చేస్తూ మున్సిపల్ చైర్పర్సన్ హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఈ అంశాన్ని వాయిదా వేయాలని వైకాపా పాలకమండలి సభ్యులు తెలుపగా టిడిపి సభ్యులు అంశాన్ని ఆమోదించాలని పట్టుబట్టారు. ఎమ్మెల్యే వరదలు హైకోర్టు తీర్పు ఎప్పుడు వచ్చినా ఆ మేరకు చర్యలు తీసుకోవచ్చని ప్రస్తుతం ఈ అంశాన్ని ఆమోదించాలని తెలిపారు. మరి కొన్ని అంశాలను వైసిపి సభ్యులు ఆమోదం తెలుపగా టిడిపి సభ్యులు వ్యతిరేకించారు. పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థ అధ్వానంగా తయారైందని ఎక్కడంటే అక్కడ చెత్త పేరుకుపోయిందని వైసిపి కౌన్సిల్ సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. మున్సిపల్ పాలకమండలి సమావేశం ఉదయం నుండి సాయంత్రం నాలుగున్నర వరకు పలు అంశాలపై సుదీర్ఘ చర్చ జరగడం విశేషం. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పట్టణ ప్రణాళిక అధికారులు ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి పనులను పరిశీలించిన డ్వామా పీడీ ఆది శేషారెడ్డి





చెన్నూరు మేజర్ న్యూస్:

మండలంలోని శివాలపల్లి గ్రామ పంచాయతీలో జాతీయ ఉపాధి హామీ పనులను బుధవారం డ్వామా పిడి ఆది శేషారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంచా యతీలో రైతుల కోసం ఉపాధి హామీ ద్వారా తీసిన నీటి కుంటలను పరిశీలించి ఉపాధి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. అలాగే కేసి కాలువను పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తదితర వసతులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలను ఎండవేడిమికి గురికాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనుల్లేని సమయంలో ఉపాధి హామీ పనులు జాబ్ కార్డుదారులకు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పనులు చేసే చోట ప్రథమ చికిత్స కిట్టును తప్పకుండ పెట్టుకోవాలని ఫిల్డ్ అసిస్టెంట్‌కు సూచిం చారు. కూలీలకు చెట్టు నీడలేని చోటు నీడ ఏర్పాటు చేయాలన్నారు. పరిశీలనలో పీడీ వెంట ఏపీఓ శైలజ, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీలత, రెడ్డయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ ఉన్నారు.

# చెరువు అక్రమణపై సర్వే చేయాలి

## నీటి సంఘం అధ్యక్షుడు వీర చెనరాయుడు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. చెరువులను కాపాడవలసిన అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవరించడంతో నేడు ఆక్రమణదా రులు చేజిక్కించుకున్నారు. వారం లోపల చెరువును సర్వే చేసి ఆక్రమణదారులు నుండి స్వాధీనం చేసుకోవాలని, లేనిపక్షంలో నిరాహార దీక్షలు చేపడతా మని పోరుమామిళ్ల మండలం రంగసముద్రం చెరువు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షుడు చెరుకూరి వీర చెంద్రాయుడు హెచ్చరించారు. పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం చెరువు ఆక్రమణపై ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలు ఉన్న నీటిపారుదల శాఖ అధికారులు వెనకడుగు వేస్తున్నారన్నారు. పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం చెరువు సర్వే నెంబర్ 217 లో 46 ఎకరాలు, 226 లో 135 ఎకరాలు, 227.లో41 ఎకరాలు, 916లో 41 ఎకరాల చెరువును ఆక్రమించుకున్నారని తెలిపారు. వాటి ని తొలగించమని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, బద్వేలు ఆర్డిఓ, తహశీల్దార్ లకు ఆర్జీల రూపంలో రైతులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇంత వరకు రెవెన్యూ, నీటిపారుదల అధికారులు చెరువు ఆక్రమణపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు ఆక్రమణదారులతో లాలూచీపడి కలెక్టర్ ఆదేశాలు బేఖాతరుచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులలో స్పందన రాకుంటే రైతులతో కలిసి ఆయా కార్యాలయాల ఎదుట నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరంలో నీటి నిల్వ లేకపోవడం వలన భూగర్భజలాలు ఇంకిపోయి బోర్లకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు చెరువు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టి రైతుల శ్రేయస్సు కొరకు పాటు పడాలని ఆయన కోరారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

## ఇద్దరి పరిస్థితి విషమం







లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని బుధవారం వేలిదండ్ల కొండమోటు ఆంజనేయ స్వామి వద్ద బైక్ యాక్సిడెంట్ జరిగింది. వివరాల్లోకి వెళితే లింగాల నుండి పార్నపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా వెలిదండ్ల కొండమోటు ఆంజనేయ స్వామి వద్ద మోటర్ బైక్ లో ముగ్గురు ఎగువ లింగాల గ్రామస్తులు ఇద్దరు చరణ్, రవి లింగాల పేర్లు లిస్ట్, వెంకట్ నాథది సింహాద్రిపురం మండలం బిదినించర్ల గ్రామస్థుడు, ముగ్గురు బైక్ లో వస్తుండగా బైక్ శ్రీ డైకిందపడి వెంకట్ నాతకు ఎక్కువ సీరియస్ గా ఉంటే తిరుపతికి హాస్పిటల్ కు తీసుకు వెళ్లినట్టు సమాచారం, చరణ్ ను కడప హాస్పిటల్ తరలించినట్టు సమాచారం, వారిద్దరికీ ఎక్కువ సీరియస్ గా ఉన్నట్టు తెలిపారు. లింగాల ఫీల్డ్ అసిస్టెంట్ రవిని పులివెందుల గంగిరెడ్డి హాస్పిటల్ కు తరలించినట్టు సమాచారం, వివరాలు తెలియాల్సి ఉంది.

# మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషను పరామర్శించిన ఎంపీ అవినాష్




కడప - మేజర్ న్యూస్ కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాషను బుధవారం కడప ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆయన సోదరుడు ఎస్.బి.అహ్మద్ భాషా ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎస్.బి.అంజాద్ భాషను, వారి కుటుంబ సభ్యులు ను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కడప నగర మేయర్ కే సురేష్ బాబు, వైయస్సార్ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాల వాచ్‌మెన్ దాడి

వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలి కల పాఠశాల వాచ్ మెన్ వెంకటేష్‌తో పాటు బంధువులు కలిసి దాడికి దిగారు. బుధవారం సాయంత్రం బాలికల పాఠశాల వీధిలో ఉన్న వంకధారి నర్సింహ అనే వ్యక్తి పాఠశాల ఆవరణంలో వాకింగ్ చేసేందుకు వెళ్తుండగా వాచ్‌మెన్, బంధువులు అడ్డుకున్నారు. అడ్డుకున్న వాచ్‌మెన్‌ను మిగతా వారు వాకింగ్ చేస్తున్నారని నర్సింహ ప్రశ్నించగా నాకే ఎదురు చెప్పుతావా అంటూ వాచ్ మెన్ వెంకటేష్, బంధువులు కలిసి నర్సింహ పై దాడి చేయడంతో నర్సింహకు రక్త గాయాలు అవ్వడం జరిగింది. దీంతో రక్త గాయాలు అయిన నర్సింహను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. ఈ విషయంపై పోలీసులు పిర్యాదు చేసినట్లు నర్సింహ బంధువులు తెలిపారు.

# సబ్సిడీపై వ్యవసాయ రైతులకు యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ

## వ్యవసాయ శాఖ ఏడి నాగరాజు



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్, గోపవరం మండలాకు చెందిన రైతులకు బుధవారం 50శాతం సబ్సిడీపై యాంత్రికరణ పథకం కింద వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు సస్యరక్షణ పరికరాలు ట్రాక్టర్ ఆధారిత పనిముట్లు అందజేసినట్లు వ్యవసాయ సహాయక సంచాలకులు నాగరాజు తెలిపారు. రైతులతో మాట్లాడుతూ రైతు తమకు కావలసిన యాంత్రికరణ పనిముట్లకు చెల్లించవలసిన వాటా చెల్లించినందుకు వారికి ఈ రోజు యాంత్రికరణ పనిముట్ల సరఫరా దారులు సహాయ వ్యవసాయ సంచాలకులు, బద్వేల్ వారి కార్యాలయంలో పంపిణీ చేశారు. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్‌లు, పవర్ స్ప్రేయర్ లు, రొట వెటర్, గొర్రు, గుంటక, మడకల ఉన్నవి. అవసరమైన ఇతర రైతులు కూడా రైతులకు అవసరమైన యాంత్రికరణ పనిముట్ల కొరకై సంబంధిత రైతు సేవా కేంద్రం లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గానీ బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాన్ని సంప్రదించాలని నాగరాజ తెలిపారు.

# జగన్ హుందాగా వ్యవహరించాలి


## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్



కడప మేజర్ న్యూస్: మాజీ సీఎం హెూదాలో జగన్మోహన్ రెడ్డి హుందాగా వ్యవహరించాలని, సభ్యత, సంస్కారం మరచి పోలీసుల బట్టలు ఊడదీసి నిలబెడతాం అని మాట్లాడడం ఏ మాత్రం సరి కాదని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ జగన్ పోలీసులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో తప్పు పట్టారు. హరి టవర్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం అంటే, ప్రజ లు అధికారం ఇస్తే, సుపరిపాలన చేతకాక, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగించిన జగన్ రెడ్డికి ప్రజలు 11స్థానాలకే పరిమితం చేసి, ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదన్నారు. కిరాయి రౌడీలను వెంటబెట్టుకుని హంగామా సృష్టిస్తే, ప్రజలు క్షమించరన్నారు. అధికారం ఉందని చట్టాన్ని చుట్టంగా మార్చుకొని ఇష్టానుసారంగా పాలన కొనసాగించి అధికారం కోల్పోయినా ఆయనకు జ్ఞానోదయం కలగలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేసుకు పోతుందన్నారు. వైసీపీ పాలనలోనే బీసీలు హత్యకు గురయ్యారని చెప్పారు. ప్రొద్దుటూరు నందం సుబ్బయ్య, పల్నాడులో బీసీ నాయకుడు, అధికారంలోకి వచ్చి రాగానే డాక్టర్ సుధాకర్ నిర్ధాక్షణ్యంగా నడిరోడ్డుపై బట్టలు ఊడదీసి కొట్టించింది, ఐఏఎస్ అధికారులను జైళ్లకు వెళ్లేలా చేసింది ఎవరన్నది ప్రజలకు బాగా తెలుసు అన్నారు. మరో మారు ప్రజలు అధికారం ఇస్తారన్న జగన్ ఆశలు అడియాశలుగానే మిగిలిపోతాయని చెప్పారు. కడప టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మహిళ ఎన్నికల బరిలో నిలబడితే, ఆమెను కించపరిచే విధంగా వైసీపీ నాయకుడు అహమ్మద్ భాష మాట్లాడితేనే, పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారని అన్నారు. ఆయన కుటుంబాన్ని ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శించడం ఆయన విలువలను దిగజార్చుకోవడమే అవుతుందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడి, జైలుకు వెళ్లిన నాయకుడి కుటుంబాన్ని పరామర్శిస్తే, ప్రజలు హర్షిస్తారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు స్వేచ్ఛనిస్తుందని, ప్రజల స్వేచ్ఛను హరించాలని చూస్తే, చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజు, గంధం ప్రసాద్ పాల్గొన్నారు.

# అటు సలసల ఇటు విలవిల

## తరుముకువస్తున్న ఎండలు ... ఇబ్బంది పడుతున్న ప్రజలు





పులివెందుల మేజర్ న్యూస్ నిమిషాలు గంటలై.. గంటలు వారాలై.. వారాలు నెలలై ఇలా ఏడాది కాలం పూర్తి అవ్వడంతో వేసవి రానే వచ్చింది. ఈ వేసవి ఇప్పుడిప్పుడే మొదలైంది. శివరాత్రి పండుగ ముగిసిందో లేదో ఎండలు మండుతున్నాయి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 8 గంటలు గంటలు కాగానే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. తీవ్రమైన ఎండలకు అటు రైతులు ఇటు వ్యవసాయ కూలీలు మరోవైపు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పుడే ఎండ తీవ్రత ఇలా ఉంటే ముమ్మందు ఎలా ఉంటుందోనన్న ఆందోళన కనిపిస్తోంది. విపరీతమైన ఎండలకు తిరిగితే డయేరియా వ్యాధి ( వీరేచనాలు) ప్రబలే అవకాశం ఉన్నట్లు వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో కూడా దప్పిక కూడా ఎక్కువగా ఉంటుంది. సరిపడు నీరు తీసుకొనకపోతే వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నట్లు కూడా వైద్యులు వెల్లడించారు. వేసవికాలం అనేది నాలుగు సమశీతోష్ణ కాలాల్లో వెచ్చని కాలంగా చెప్పవచ్చు, ఇది వసంతఋతువు, ఆకురాలే కాలం మధ్య వస్తుంది. ఈ కాలంలో ఎక్కువ గంటలు వెలుతురు ( పగళ్లు), తక్కువ గంటలు చీకటి (రాత్రిళ్లు) వుంటుంది . ఈ కాలాలు ఖగోళ శాస్త్రం, ప్రాంతీయ వాతావరణ శాస్త్రంపై ఆధారపడి వేర్వేరు ప్రాంతాలలో వేర్వేరు తేదీల్లో ప్రారంభమవుతాయి. అయితే, భూమి దక్షిణ అర్ధగోళం వేసవి కాలమైనప్పుడు, ఉత్తర అర్ధగోళంలో శీతాకాలం వస్తుంది, దీనికి వ్యతిరేకంగా జరుగుతుంది. ఉష్ణమండలీయ, ఉపఉష్ణమండలీయ ప్రాంతాల్లో, వేసవి కాలం సమయంలో ఆర్ద్ర కాలం సంభవిస్తుంది. వేసవికాలంలో ఉష్ణమండలీయ తుఫానులు పెరిగి, ఉష్ణమండలీయ, ఉప ఉష్ణమండలీయ సముద్రాల్లో తిరుగుతాయి. వేసవి కాలంలో వాతావరణం వేడిగా, తేమగా, పొడిగా ఉంటుంది. భూమి సూర్యుని వైపు వంగి ఉండటం వల్ల కొన్ని ప్రదేశాలలో ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా పెరుగుతాయి. వేసవిలో సూర్యుడు ప్రకాశవంతంగా ప్రకాశిస్తాడు. వేసవిలో మనకు అనేక కాలానుగుణ పండ్లు మరియు కూరగాయలు లభిస్తాయి. ఎండాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి. ఒంటికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. ఎండలో ప్రయాణించే వారు గొడుగు, హెల్మెట్, గౌజ్లు వాడాలి. తీసుకునే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలి. ఇలా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటే వేసవి నుంచి ఉపశమనం పొందవచ్చు.


# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు శ్రీనివాసులురెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ అవసరాల కు వినియో గించే సిలిండర్లకు ఉజ్వల పథకం లబ్ధిదారులకు 50 రూపాయలు పెంపు దారుణం అన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యవసరాలైన గ్యాస్ ధరను పెంచడం ప్రజల నెత్తిన బండవేయడమే అన్నారు. ఇప్పటికే సామాన్య మద్దతు ప్రజలు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానంటే రీతిలో ఉన్న పరిస్థితులలో ఇప్పుడు ఈ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం మరింత భారం అయ్యే పరిస్థితి కనబడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుంది అని కాబట్టి పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని వారు అన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినందున అందుకు అనుగుణంగా ఇక్కడ కూడా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారాలు తగ్గించాల్సింది పోయి ఎక్సైజ్ ఇంకా ఇప్పించి కేంద్ర ప్రభుత్వం తన ఖజానాలో వేసుకోవడం దారుణం అన్నారు. పైగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని ప్రచారం చేసుకోవడం ప్రజలను మభ్యపరచడమే అని వారు అన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురుల ధరలు పెంచినప్పుడు పెంచడం తగించినప్పుడు ముడిచములు ధరలు తగ్గినప్పుడు కూడా పెంచడం ప్రజలను వంచించడమేనని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి పెంచినటువంటి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని లేనిపక్షంలో ప్రజలతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు సిద్ధమవుతామని వారు తెలిపారు.

# ఎస్ ఆర్ సి కన్స్ట్రక్షను బ్లాక్ లిస్టులో పెట్టాలి: సిపిఐ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: నేషనల్ హైవే రోడ్డు పనులు నిర్వహిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్ ఆర్ సి కన్స్ట్రక్షన్ను బ్లాక్ లిస్టులో పెట్టాలని జమ్మలమడుగు సిపిఐ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. ఆర్డీవో కార్యాలయం నందు విలేకరులతో వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా ఎస్ ఆర్ సి కన్స్ట్రక్షన్ పనులు చేపడుతుందని అయితే పనులు చేపట్టే విషయంలో ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని కాకుండా ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నారని.ఎక్కడ పడితే అక్కడ బ్రిడ్జిలు నిర్మించే క్రమంలో బస్సులు ఇతర వాహనాలు పోవుటకు అనువైన రోడ్డు నిర్మించలేదన్నారు. ఇలా చేయడం వల్ల ఉప్పలపాడు సమీపంలో గత రెండు నెలల క్రితం అక్కంపల్లి కు చెందిన ఒక వ్యక్తి బైక్ నుండి కింద పడి మరణించిన ఘటన మరువక ముందే రెండు రోజుల కింద ఆర్టీసీ బస్సు ఉప్పలపాడు సంబంధించిన ట్రాక్టర్ డి కొనడం జరిగిందన్నారు.ఇది కేవలం ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్ వారు బ్రిడ్జిలు నిర్మించే దగ్గర సరైన రోడ్డు వేయకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పరవేక్షించాల్సిన అధికారులు కళ్ళుండి గుడ్డివార్ల వ్యవహరిస్తున్నారని వారన్నారు వెంటనే సంబంధిత అధికారుల పైన ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్ పైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే వారిని ఈ సందర్భంగా కోరారు లేనిపక్షంలో ఆందోళన తప్పదని వారన్నారు.

# అనర్ధదాయక వ్యర్ధాల పట్ల అప్రమత్తత అవసరం

## ప్రిన్సిపల్ డాక్టర్ సి. యోగాంజనేయులు




వేంపల్లె, మేజర్ న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాను సారంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల మీద అవగాహన ఏర్పాటు చేయడమైనదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యోగాం జ నేయులు తెలియచేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ ఎస్. నాగేం ద్ర మాట్లాడుతూ విద్యుత్ ఎలక్ట్రానిక్ పరికరాలను మరల ఉపయోగించకుండా పారవేసినప్పుడు వాటిని ఎలక్ట్రానిక్ వ్యర్థాలంటారని, వీటి ద్వారా భూమి, నీరు, వాతావరణం కలుషితమవుతుందని, ఇది పర్యావరణానికి పెనుముప్పుగా మారి వాతావరణ అసమతుల్యత ఏర్పడుతుంది. ఈ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలను, ఆరోగ్య సమస్యల ను నివారించుటకు మూడు ముఖ్యమైన పద్ధతులు అవలంబించాలని తెలియజేశారు. అవి ఏమనగా వ్యర్థాలను పునరుత్పా దన చేయుట, వాడకము తగ్గించుట మరలా ఉపయోగించుట .ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ వ్యర్థాల డస్ట్ పిన్లను తయారు చేసి ,ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేయడమైనది అని, విద్యార్థిని విద్యార్థులు ఈ వేస్ట్ను వేసి కాలుష్య నివారణకు దోహదం చేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎం.ఓబుల్రెడ్డి , డాక్టర్ సి . మల్లేశ్వ రమ్మ విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిడ్డ ఆరోగ్యానికి, భవిష్యత్తుకు పునాది సిడిపిఓ

## -పిల్లల పోషణ పట్ల జాగ్రత్త




వేంపల్లె, మేజర్ న్యూస్: గర్భధారణ మొదలు బిడ్డకు రెండేళ్ల వయసు వరకు వెయ్యి రోజుల సమయం అత్యంత ముఖ్యమైందని, తల్లికి బిడ్డకీ తీసుకునే సంరక్షణ బిడ్డ ఆరోగ్యానికి, భవిష్యత్తుకు పునాది అని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. బుధవారం చింతలమడుగుపల్లి లోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పక్షోత్సవాలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కాల వ్యవధిలో బిడ్డ మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లల రోగనిరోధక శక్తి, ఎదుగుదల, సమగ్రాభివృద్ధి ఆ వెయ్యి రోజుల వ్యవధిలోనే రూపు దిద్దుకుంటాయన్నారు. అందుకు తల్లులు కూడా తాము తీసుకునే ఆహారం పట్ల, పిల్లల పోషణ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లు, మంచి వాతావరణం ఉండేలా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకుని తల్లి,బిడ్డకీ సహకరించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని, గర్భం ధరించిన తర్వాత పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి రక్త హీనతకు గురికాకుండా పుట్టబోయే బిడ్డ తక్కువ బరువు, రక్తహీనతతో పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంచే రూపొందిన పోషణ ట్రాకర్ యాప్ నందు లబ్ధిదారులే స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఫక్రుద్దీన్, అంగన్వాడీ సూపర్వైజర్ స్వర్ణలత, సచివాలయ సిహెచ్సీ అధికారి బసవయ్య, ఏఎన్ఎం అంజలి, ఆశాలు జమీన, లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు దిల్షాద్, రామకుమారి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాలు మంజూరు చేయాలి సిపిఎం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలో సిపిఎం మండల కమిటీ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయం ముందు పోరుమామిళ్ల పట్టణ మరియు మండల సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యన్ .భైరప్రసాద్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ మార్చి 20 తేది నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకు ప్రజా సమస్యలపై చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా గుంటూరు బాపనయ్య(జిబి నగర్) కాలనీలో గత పది సంవత్సరాలుగా చిన్నపాటి రేకుల ఇండ్లు వేసుకొని అక్కడే జీవనం గడుపుతున్నప్పటికీ మంచి నీటి, డ్రైనేజీ,కరెంటు, సిమెంట్ రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించ లేదన్నారు. గత పది సంవత్సరాలుగా నివాసాలు ఉన్నప్పటికీ ఇంటి పట్టాలు మంజూరు చేయలేదన్నారు. ఇప్పటికే పంచాయతీలకు 15 ఫైనాన్స్ రూపంలో కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.కానీ పంచాయతీలు అభివృద్ధి కావడం లేదన్నారు. మండలం లో ప్రతి గ్రామపంచాయతీలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డిపిఓ అన్ని పంచాయతీలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ నిధులు పెద్ద ఎత్తున మాయమైనట్లు తెలిపారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం వెంటనే పంచాయతీలలో జరిగే అవినీతిని బయటపెట్టి పంచాయతీలను అభివృద్ధి నడపాలని వారు డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల పంచాయతీలోని కొత్తవీధి, రామాయణం వీధి,రంపర్ రోడ్డు వీధి, పోలీస్ స్టేషన్కు వెనుకవీధి, రంగసముద్రం పంచాయతీలోని టీచర్కాలనీ, బాలాజీనగర్, పెట్రోల్ బంకు సందు వీధి, ఎస్టీ కాలనీ, రాఘవేంద్ర నగర్ వీధి, గిరినగర్, రహమత్ నగర్ వీధులు గుంతలమయంతో, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. పంచాయతీలకు వచ్చిన నిధులతో అభివృద్ధి చేయకుండా తమ స్వార్ధంతో నిధులు స్వాహా చేయడము దుర్మార్గమన్నారు. జిల్లా అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసు కున్నారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ గౌసియాభేగం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీసభ్యులు మేరీ, బీబీ, ప్రసాదు,రవి, ఓబులమ్మ, దుర్గయ్య, జేమ్స్, గురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ ఆర్టీఐ విశాఖ జిల్లా అధ్యక్షురాలుగా గంగాభవాని



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ రైట్ టు ఫారం ఫర్ ఆర్టీఐ విశాఖ జిల్లా అధ్యక్షురాలు గా రొంగలి గంగాభవాని ని నీయమిస్తున్నట్లు ఆర్ ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో త్వరితగతిన కమిటీలు ఏర్పాటుచేసి ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణ కోసం తన వంతు కృషి చేయాలని ఆమెను కోరారు. సంస్థ ఆశయాలు, సిద్ధాంతాల కోసం నిరంతరం కష్టపడి పనిచేయాలని జిల్లాలో విస్తృతంగా సంఖ్యా బలం పెంచి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఆర్ ఎఫ్ ఆర్టీఐ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు తమ జీవన విధానంలో ప్రధానంగా పెట్టు కొని నీతి, నిజాయితీగా,న్యాయబద్ధంగా వ్యవహరిస్తూ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. ఆర్ ఎఫ్ ఆర్టీఐ ను ప్రతి ఒక్కరికి పరిచయం చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారా ప్రజల నుంచి గౌరవం,విలువలు పొందవచ్చని అన్నారు.



## వృద్ధులకు అన్నదానం

లింగాల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గము లింగాల మండలం లోని ఇప్పట్ల వద్ద ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో బుధవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జూటూరు నారాయణరెడ్డి కుమారుని జ్ఞాపకార్థం తల్లిదండ్రులు జూటూరు కృష్ణవేణి జూటూరు గంగిరెడ్డిలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధులకు శాలువాలతో కప్పి సన్మానించారు. గతంలోనూ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు

## లయోలాలో సృజనాత్మకకు శ్రీకారం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల లయోలా కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను, సృజనాత్మకతను ఉపయోగించి పర్యవరణాన్ని కాపాడే దిశగా వినూత్నమైన ఉత్పత్తులను రూపొందించడంలో భాగంగా ఎంతో ఆసక్తికరమైన పనిలో నిమగ్నమయ్యారు. పునర్వ్వి యోగపరచగల పదార్థాలను వినియోగిస్తూ, ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల జీవ స్నేహపూరిత ఉత్పత్తులను వారు సృష్టించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫిసర్ జోజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెక్యూఎస్ సీ కో ఆర్డినెటర్ రమణరెడ్డి డి. హమజి పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాలు అత్యంత అవసరం


## ఎన్..ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ నిఖిల ప్రియ




పెండ్లిమర్రి ,,మేజర్ న్యూస్ మండలంలోని పెండ్లిమర్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ నిర్వహణ భోగా పార్వతమ్మ రక్తదాన కేంద్రం వారి సంయుక్త ఆద్వర్యంలో నిర్వహింపబడటం విశేషం. ఈ కార్యక్రమంలో దాదాపు 15 మంది విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని రక్తదానం చేశారు. ఆంగ్ల అధ్యాపకులు శ్రీ నాగుల రామకృష్ణ ఈ సందర్భంగా రక్తదానం చేసి, రక్తదాన విశిష్టతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వి. ప్రసాద్ బాబు మాట్లాడుతూ,, రక్తదానం జీవితాల్లో వెలుగు నింపుతుందని కాబట్టి రక్తదానం చేయడం అలవాటుగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐ ఎల్ ఎన్ చంద్రశేఖర రావు విద్యార్థులకు రక్తదాన విశిష్టతను తెలియచేసి, రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నిఖిల ప్రియ మాట్లాడుతూ ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అత్యంత అవసరం అని భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్తదానం చేసిన విద్యార్థులకు పండ్లను, ఆరోగ్యకర పానీయాలను అందించారు. కార్యక్రమంలో వరలక్ష్మి దేవి, చెంద్రాయుడు, డా. పి . హరిప్రసాద్ డా. యు.రమ్య జ్యోతి యుగవాణి, ప్రసన్నకుమార్, రామ కృష్ణ, తైదున్ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తక్షణమే వేంపల్లె ఈవోను నియమించాలి

## ఏఐటీయూసీ జిల్లా సెక్రెటరీ కెసి, బాదుల్లా



వేంపల్లె, మేజర్ న్యూస్: జిల్లాలో మేజర్ పంచాయతీ అయిన వేంపల్లె కి ఈవో గత నెల రోజుల పైబడి లేకపోవడంతో పరిపాలన పడక వేయడంతో తీవ్ర నీటి ఎద్దడి తో పాటు సచివాలయ ఉద్యోగులకు ఒక నెల, పంచాయతీ శానిటేషన్ వాటర్ వర్క్సులో ఉన్నటువంటి కార్మికులకు నాలుగు నెలల వేతనాలు అందక నానా కష్టాలు పడుతున్నారని కలెక్టర్ దృష్టి సారించి ఈవో ను తక్షణమే నియమించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. బుధవారం వేంపల్లె మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ గత 4 సంవత్సరాల కాలంలో పంచాయతీ లో వసూలు చేసిన నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ గ్రాంట్స్ 15 వ ఫైనాన్స్ ద్వారా విడుదలైన నిధులు ఈవో సుబ్బారెడ్డి, రవి శేఖర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డిలు ఖర్చు చేసిన పనులలో సుమారు 2.48 కోట్లు అవినీతి ఆరోపణలు జరిగాయని జిల్లా పంచాయతీ అధికారులు ఎంక్వయిరీలో సుబ్బారెడ్డిని మార్చి 7న సస్పెండ్ చేయడంతో పాటు మరో ఇద్దరి కార్మికులను తొలగించడంతో పాటు సర్పంచి చెక్ పవర్ సైతం రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అట్లూరు ఈవోపిఆర్డి శివప్రసాద్ కు అదనపు బాధ్యతలు అప్పగించిన స్వీకరించలేదనీ అధికార పార్టీలో ఉన్న గ్రూపుల మధ్య అధిపత్య పోరు మూలంగా అధికారులు ముందుకు రావడం లేదన్నారు.గత నెల రోజులు పైబడి ఈవో లేకపోవడంతో వేసవికాలం ప్రారంభముతో పాపాగ్నిలో మదినాపురం, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాలలో బోర్ల లోని మోటర్లు కాలిపోవడంతో రాజీవ్, రెడ్డయ్య, రామలింగయ్య, గొర్లమందల కాలనీలతో పాటు కడప, పులివెందుల రోడ్ల ఆనుకుని ఉన్న ఇండ్ల మహిళలు నీళ్లకు రోడ్ల పైకిచ్చి సాక్షాత్తు ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి ని ప్రశ్నించిన పరిస్థితిని నెలకొందన్నారు. పంచాయతీలో ఉన్న 8 సచివాలయాల్లోని 70 మంది సిబ్బంది ఒక నెల వేతనము కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. నీటి,ఇంటి పన్ను మార్చి 31 నాటికి వసూలు డబ్బులు ఈవో లేకపోవడంతో పెండింగ్ లో ఉన్నాయని ఉన్న సుమారు 20 లక్షల రూపాయలు నిధులు ఉన్నప్పటికీ నాలుగు నెలలుగా శానిటేషన్ వాటర్ వర్క్ లోని కార్మికులకు వేతనాలు అందగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే వేంపల్లె ఈవో ను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటియుసి నాయకులు రామ సుబ్బారెడ్డి, ప్రసాదు, రత్నం పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

## సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్




బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలిలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ గృహ అవసరాల కు వినియోగించే సిలిండర్లకు ఉజ్వల పథకం లబ్ధిదారులకు 50రూపాయలు పెంపు దారుణం అన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యవసరాలైన గ్యాస్ ధరను పెంచడం ప్రజల నెత్తిన బండవేయడమే అన్నారు. ఇప్పటికే సామాన్య మద్దతు ప్రజలు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానంటే రీతిలో ఉన్న పరిస్థితులలో ఇప్పుడు ఈ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం మరింత భారం అయ్యే పరిస్థితి కనబడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుంది అని కాబట్టి పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని వారు అన్నారు. అదేవిధంగా అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినందున అందుకు అనుగుణంగా ఇక్కడ కూడా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారాలు తగ్గించాల్సింది పోయి ఎక్సైజ్ ఇంకా ఇప్పించి కేంద్ర ప్రభుత్వం తన ఖజానాలో వేసుకోవడం దారుణం అన్నారు. పైగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని ప్రచారం చేసుకోవడం ప్రజలను మభ్యపరచడమే అని వారు అన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురుల ధరలు పెంచినప్పుడు పెంచడం తగించినప్పుడు ముడిచములు ధరలు తగ్గినప్పుడు కూడా పెంచడం ప్రజలను వంచించడమేనని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని లేనిపక్షంలో ప్రజలతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు సిద్ధమవుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్, వీరనారాయణ, రమణ, ఆనందరావు, ఆంజనేయులు, చినబ్బి, రామకృష్ణ రెడ్డి, చక్రవర్తి, ఆటో యునియన్ నాయకులు పాల్గొన్నారు.

## యస్సి, ఎస్టీ చేనేతలకు 200 యునిట్లు విద్యుత్ రాయితీ అమలు చేయాలని వినతి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన యస్సి,ఎస్టీ,బిసి మరియు చేనేతలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న 200 యూనిట్లు రాయితీ విద్యుత్ అమలుచేయాలని ఏపి ట్రాన్స్కో డిఈ రమణ రెడ్డికి జమ్మలమడుగులోని ఏపీ ట్రాన్స్ కో కార్యాల యంలో వినతిపత్రం అందచేశారు. అనంతరం యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ నిరుపేద యస్సి,ఎస్టీ కులాల వారికి బిజెపి ప్రభుత్వం 2014 సం నుండి విడతల వారిగా 100 నుండి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు.అయితే కొంతమంది విద్యుత్ అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు కారణాలతో అర్హులైన నిరుపేద యస్సి,ఎస్టీ కులాల వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో దాయదిరవి,సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ




కడప సిటీ మెజర్ న్యూస్ కడప నియోజకవర్గంలో లబ్ధిదారులకు రూ.8,35,192 విలువైన ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుం బాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్య తరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నూతన బిషప్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప సిటీ మేజర్ న్యూస్ నూతన మేత్రానులుగా ఘన.డాక్టర్ సగినాల పాల్ ప్రకాష్ నియమింపబడిన, శుభవేళ సందర్భంగా కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవరెడ్డి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి బద్వేల్ తెదేపా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓబులాపురం రాజశేఖర్ బుధవారం నూతన బిషప్ పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని ఆయన సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప బిషప్ సగినాల పాల్ ప్రకాష్ పేద ప్రజల మనిషిని కడప మేత్రాసానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కొనియాడారు అనంతరం శాలువాతో పూలమాలతో ఆయనను సన్మానించారు.

## ప్రారంభమైన తిరుణాల ఉత్సవాలు



వల్లూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని వల్లూరులో గ్రామ దేవత అంకాలమ్మ తిరుణాల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు, బుధవారం శ్రీ మహంకాళి అంకాలమ్మ ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, రాత్రి 7 గంటలకు అమ్మవారికి ఉయ్యాల సేవ రాత్రి 8 గంటలకు అంకాలమ్మ కథను ప్రారంభించారు, నేడు 10న గురువారం ఉదయం 8 గంటల నుండి కుంకుమ బండ్లు బోనాలు సమర్పించడం ఆ తర్వాత వృషభరాజములచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తారు, 11న శుక్రవారం సాయంత్రం 6గంటలకు కొర్లబండి కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు, అంకాలమ్మ తిరుణాల జాతర మహోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు..

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 11 వ తేదీన జిల్లాకు రానున్న నేపద్యంలో ఒంటిమిట్టలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పి అశోక్ కుమార్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి కలెక్టర్ శ్రీధర్ చెరు కూరి ఒంటిమిట్టలో అన్ని ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బసచేయనున్న టీటీడీ అతిథి గృహాన్ని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం శ్రీరాముని ఆలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొను ప్రాంతాల కార్యక్రమాలను పరిశీలించారు.అనంతరం ఆలయ రంగ మండపం, అంతరాలయాలను పరిశీలించారు. అనంతరం కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంతంలోని మండపాన్ని, వివిఐపి గ్యాలరీలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాట్లాడుతూ.....ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం పురస్కరించుకుని.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు జిల్లాలో పర్యటించనున్నారన్నారు. భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కడప ఎయిర్ పోర్టు, ఒంటిమిట్ట టీడీపీ అతిథి గృహం వద్ద ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కళ్యాణ మహోత్సవానికి దాదాపుగా 70వేలు మంది భక్తులు రానున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంగణంను దాదాపుగా 147 క్లస్టర్లు ఏర్పాటు చేసి ఒక్కొ క్లస్టర్లో 500 మంది భక్తులు కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, తాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమర్జెన్సీ టీం అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు.అలాగే దాదాపు 2500 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సీసీ కెమెరాలు డ్రోన్ ల ద్వారా నిఘ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఉన్న వారందరూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్-ఎల్ ఇంచార్జీ అడిషనల్ ఎస్పి రమణ,టిటిడి జేఈవో వీర బ్రహ్మం, ఏఆర్ అడిషనల్ ఎస్పి రామయ్య, అడిషనల్ ఎస్పి ప్రకాష్ బాబు, కడప ఆర్డిఓ జాన్ఇర్విన్, జమ్మలమడుగు ఆర్డిఓ చంద్ర మోహన్, డీఎస్పీ రాజ్ కుమార్, రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్, ఆర్ అండ్‌బి, పీఆర్ శాఖలఇంజనీర్లు, వివిధశాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుని, ప్రజల రుణం తీర్చుకుంటాం

### టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి



మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని, గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి , టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి లు పేర్కొన్నారు. కడప నగరంలోని లా కాలేజ్, షామీరియా మజీద్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న బిర్జీలను వారు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రవీంద్ర నగర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి దాదాపు 20 కోట్ల రూపాయలతో బిర్జీల నిర్మాణానికి జీవో తీసుకురావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ బ్రిడ్జిలు టెంకాయలకు కొట్టడం వరకే పరిమితం అయ్యాయని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు ప్రజల అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకోవడం దాచుకోవడం లాంటి కార్యక్రమాలు చేశారని ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. త్వరలో ఈ బ్రిడ్జిలకు టెండర్లు పిలిచి ఆరు నుండి 8 నెలల కాల పరిమితిలో పనులు పూర్తిచేసి ప్రజలకు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో పరిపాలన చేసిన నాయకులు బుగ్గ వంకను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు బుగ్గ వంకలో కంపచెట్లు ఏపుగా పెరిగి దోమల అధికంగా ఉత్పత్తి అయి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. ఈనెల 12వ తేదీన అల్మాస్పేట బ్రిడ్జి నుండి బుగ్గ వంకను క్లీన్ చేసే కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జియోద్దీన్, సుబ్బరాయుడు, ఖాజా పీర్, లయన్ మన్సూర్ అలీ ఖాన్, డాక్టర్ జిలాని, జిలాని భాష, ఓబుల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణానికి 2వేల మందికి పైగా పోలీసులతో భద్రత

### దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 11న శుక్రవారం నిర్వహించనున్న సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. రెండు వేలకు మంది పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందోబస్తు విధుల్లో నలుగురు అదనపు ఎస్.పిలు, 25 మంది డి.ఎస్.పి లు, 73 మంది సిఐలు, 177 మంది ఎస్ఐలు, 1700 మంది పోలీసు సిబ్బంది ఉంటారని ఎస్.పి తెలిపారు. బుధవారం కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పి బందోబస్తు విధుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ఏ.ఆర్ సిబ్బందికి బందోబస్తు ప్రణాళికపై దిశా నిర్దేశం చేశారు. శ్రీ సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. శ్రీ కోదండ రామాలయం, కళ్యాణ వేదిక, పార్కింగ్, టిటిడి గెస్ట్ హౌస్ తదితర ప్రాంతాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. గ్యాలరీ, వి.వి.ఐ.పి ప్రవేశ మార్గం, విఐపి ప్రవేశ మార్గం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తత తో ఉండాలన్నారు. బాంబు డిస్పోజల్ టీమ్, స్పెషల్ పార్టీ సిబ్బందికి జిల్లా ఎస్పి పలు సూచనలు చేశారు. సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. వేసవి నేపథ్యంలో ఎండ వేడిమి నుండి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షించాలా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్పీ (ఏ.ఆర్) శ్రీ బి.రమణయ్య, ఏఆర్ డిఎస్పి కె.శ్రీనివాస రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, శివరాముడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి నుంచి రామేశ్వరంలో బ్రహ్మోత్సవాలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రేపటి నుంచి రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ ఈఓ శ్రీధర్, ఛైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అంకురార్పణ, ధ్వజారోహణం, ఎదురు కోళ్ల మహోత్సవం, 12న హంస వాహనం, కళ్యాణోత్సవం, 13న నెమలి వాహనం, 14న పెద్ద పులి వాహనం, 15న రావణ బ్రహ్మ వాహనం, 16న వెండి పర్వత వాహనం, 17న శేష వాహనం, 18న నంది వాహనం, 19న గజ వాహనం, 20న రథోత్సవం, 21న వసంతోత్సవం, త్రిశూల వాహనం, వృషభరాజములచే బండలాగు పోటీలు, 22న ఊంజల్ సేవ, పుష్ప యాగం, ఏకాంత సేవ వుంటుందని వివరించారు. భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.